




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
డిసెంబరు 5, 2022




## పనిచేస్తేనే ఉంటారు!

లేదంటే వేరేవాళ్లకు చాన్సు.. కాంగ్రెసులో జవాబుదారీతనం ఉండాల్సిందే

ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే స్పష్టీకరణ

స్టీరింగ్ కమిటీతో తొలి భేటీ.. ఫిబ్రవరిలో ప్లీనరీ

జనవరి 26న 'భారత్ జోడో' ముగింపు

- 2లో

## త్వరలో సంజయ్ బస్సుయాత్ర!

ముందస్తు ఎన్నికల ఊహాగానాలతో నిర్ణయం!

పాదయాత్ర కొనసాగిస్తే రాష్ట్రమంతా పూర్తికాదనే ఐదో విడత ముగిశాక హైదరాబాద్‌లో యాత్ర

ప్రజా సంగ్రామ యాత్రలో ఆయా జిల్లాల బీజేపీ ముఖ్యనేతలతో బండి సంజయ్ సమీక్షలు

నేడు ఆదిలాబాద్, రేపు నిజామాబాద్ జిల్లాలు,

7న ఆసిఫాబాద్, కామారెడ్డి జిల్లా నేతలతో సమీక్ష

- 2లో



# ప్రశ్నిస్తే కూలుస్తారా?

## ప్రధాన మంత్రే ప్రభుత్వాన్ని కూలుస్తామంటారా?

మీరు గెలిచినట్టే ఎన్నికల్లో మేము గెలవలేదా?.. దేశం కోరుకుంటున్నది ఇలాంటి రాజకీయాలేనా?

ప్రధాని మోదీ, బీజేపీపై సీఎం కేసీఆర్ నిప్పులు.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేకపోతున్నారు

కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడంతో 3 లక్షల కోట్ల రూపాయల జీఎస్‌డీపీ నష్టపోయాం

నదీ జలాల్లో వాటా తేల్చడానికి ఎనిమిదేళ్లా?.. పాలమూరు ఎంపీగానే తెలంగాణను సాధించాను

తెలంగాణలా దేశాన్ని అభివృద్ధి చేసుకునేందుకే బీఆర్ఎస్‌తో జాతీయ రాజకీయాల్లోకి వెళ్తున్నాం

సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి 3 లక్షలు.. నేను మీతో ఉంటాను.. మీరు నాతో ఉండాలి

### మహబూబ్‌నగర్‌లో టీఆర్ఎస్ సభలో కేసీఆర్

ప్రజాస్వామ్య విధానాలు పాటించే భారతదేశంలో ప్రజలు ఎవరికి అధికారం ఇస్తే వారిని పరిపాలన చేయనివ్వాలి. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్ర పోషించాలి. అపోజిషన్ పాత్ర ఇస్తే అపోజిషన్‌లోనే ఉండాలి. తరువాత మళ్లీ ప్రజలే తీర్పునిస్తారు. - ముఖ్యమంత్రి కేసీఆర్

మహబూబ్‌నగర్, డిసెంబరు 4: ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దౌర్జన్యాలను, దుర్మార్గాలను ప్రశ్నిస్తే ప్రభుత్వాలను కూలుస్తామంటున్నారని మండిపడ్డారు. స్వయంగా దేశ ప్రధాన మంత్రే రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలుస్తామనడాన్ని ఎలా అర్థం చేసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చుకున్నది ఇలాంటి రాజకీయాల కోసమేనా? అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధిని కేంద్ర పెద్దలు ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. తెలంగాణలాగే దేశాన్ని అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ పార్టీతో జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్నట్లు చెప్పారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, టీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయ భవనాన్ని కేసీఆర్ ప్రారంభించారు. అనంతరం టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. "మాకు చేతకాదు.. మేం చేయం.. మిమ్మల్ని చేయనివ్వం అనే తరహాలో దేశంలో పాలన సాగిస్తున్నారు" అని దుయ్యబట్టారు. కేంద్రం దౌర్జన్యం, దుర్మార్గం ఎక్కువయ్యాయని, ఎవరైనా ప్రతిఘటిస్తే ప్రభుత్వాన్ని కూలుస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రధానమంత్రే స్వయంగా కేసీఆర్.. నీ ప్రభుత్వాన్ని కూలుస్తా అంటే ఏమనాలి? మీరు గెలిచినట్టే మేం గెలవలేదా? బెంగాల్‌కు వెళ్లి మమతా బెనర్జీతో మీ ఎమ్మెల్యేలు 40 మంది మాతో టచ్‌లో

- మిగతా 2వ పేజీలో

### సంక్షేమంలో తెలంగాణకు సాటిలేదు

సంక్షేమ కార్యక్రమాల అమల్లో తెలంగాణకు సాటిగానీ, పోటీగానీ ఎవరూ లేరని సీఎం కేసీఆర్ అన్నారు ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ వెంకట్రావును కుర్చీలో కూర్చొబెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీఎం జిల్లా అధికారులతో సమావేశమై మాట్లాడుతూ.. మంత్రులు, ఎమ్మెల్యేల అంకితభావం, వారికి రెండింతల అకుంఠిత దీక్షతో పనిచేసే అధికారులు, ఉద్యోగుల కృషి వల్లే తెలంగాణలో ఈ ప్రగతి సాధ్యమైందని తెలిపారు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదని, కానీ.. మనం పదవిలో ఉన్నప్పుడు ఏం చేశామన్నదే వేల కోట్ల రూపాయల సంతృప్తినిస్తుందని అన్నారు. సీఎస్ సోమేషకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏడేళ్లలో దేశంలో ఎన్నో రాష్ట్రాల కంటే ముందుకు వెళ్లిందన్నారు.

# అమరావతి దేశ వారసత్వ సంపద

## ఈ రాష్ట్రం సకల కళల సమ్మేళనం

సాంఘిక, సాంస్కృతిక చరిత్రకు పుట్టినిల్లు

దేశాభివృద్ధిలో రాష్ట్రానిది కీలక భూమిక: ముర్ము

విజయవాడలో రాష్ట్రపతికి పౌర సన్మానం

విశాఖలో 'నేవీ డే' వేడుకలకు హాజరు

- 2లో




# ఇరాన్‌లో హిజాబ్‌పై తకరారు

ఆ చట్టాన్ని సమీక్షిస్తున్నా 1-2 వారాల్లో ఫలితం

మొరాలిటీ పోలీసు విభాగాలూ రద్దు చేశాం

న్యాయవ్యవస్థతో ఆ విభాగాలకు సంబంధం లేదు

ఆ దేశ అటార్నీ జనరల్ మొహమ్మద్ జాఫర్ వెల్లడి!

ఆయన ప్రకటనపై ఇరాన్ హోం శాఖ మౌనం

దేశంలో మూడు రోజుల ఆర్థిక బహిష్కరణకు పిలుపు ఇచ్చిన నిరసనకారులు

టెహ్రాన్, డిసెంబరు 4: హిజాబ్ చట్టాలపై నిరసనలతో అట్టుడుకుతున్న ఇరాన్‌లో ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. గడిచిన రెండున్నర నెలలుగా మహిళలు చేస్తున్న ఆందోళనలకు ఇరాన్ ప్రభుత్వం ఎట్టకేలకు తలవంచిందని.. హిజాబ్ చట్టాలను సమీక్షిస్తోందని, నైతిక పోలీసుల విభాగాన్ని రద్దు చేసిందని పేర్కొంటూ స్థానిక వార్తా సంస్థ ఐఎసఎన్ఏ ప్రచురించిన కథనం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. "నైతిక పోలీసులకు న్యాయవ్యవస్థతో సంబంధం లేదు. ఆ విభాగాన్ని రద్దు చేశాం" అని ఇరాన్ అటార్నీ జనరల్ మొహమ్మద్ జాఫర్ మోంటజేరి శనివారం రాత్రి ప్రకటించినట్టు ఐఎసఎన్ఏ తన కథనంలో పేర్కొంది. స్థానికంగా

- మిగతా 2వ పేజీలో




# కుటిల రాజకీయంతో దేశ ప్రతిష్ఠను మసకబారుస్తున్న బిజేపి

## కప్పాటి పాండురంగారెడ్డి



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా, కుటిల రాజకీయంతో దేశ ప్రతిష్ఠను మసకబారుస్తుందని తెలంగాణ రాష్ట్ర సమితి మాజీ కార్యదర్శి కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.ఆదివారం విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ఆవిర్భావించిన 8 ఏండ్లలోనే కెసిఆర్ నేతృత్వంలో దేశంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రం సంక్షేమ పథకాలతో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రాన్ని మొగ్గలోనే త్రుంచి వేసే కుట్ర జరుగుతున్నది.

వేల మంది అమరుల త్యాగంతో లక్షలాది మంది వీరుల ఉద్యమాలతో త్యాగాలతో కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాలు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసే కుట్ర జరుగుతున్నది. వ్యవసాయంలో పారిశ్రామిక రంగంలో విద్య వైద్య మౌలిక రంగాల అభివృద్ధి, శాస్త్రసాంకేతిక రంగాల్లో అగ్రగామిగా నిలిచిన తెలంగాణపై విషం చిమ్ముతున్న పాములు పుట్టల్లోంచి బయటకు వస్తున్నాయి. ఈ కుట్రలకు కుతంత్రాలకు బిజెపి నాయకత్వం వహిస్తుండగా తెలంగాణ వ్యతిరేక శక్తులు రకరకాల రూపాల్లో బిజెపి 'బి' టీంలుగా ముందుకోస్తున్నారు. షర్మిల కేఏ పాల్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరోక్షంగా బిజెపి కుట్రల్లో పాలుపంచుకుంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి 8 రాష్ట్రాల్లో విపక్ష ప్రభుత్వాలను అక్రమంగా కూల ద్రోసింది. అదే క్రమంలో తెలంగాణ పై కన్నేసింది. కేసీఆర్ రాజకీయ చాతుర్యం దూరదృష్టి ఎత్తులకు పైఎత్తు వేయగలిగిన చాణక్యం వల్ల బిజెపి ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయింది. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి వేల కోట్ల సూటుకేసులతో బీజేపీ తెలంగాణ మీద దాడికి దిగిందని ప్రపంచానికి అర్థమైంది.ఒకవైపు దేశం నిరుద్యోగం ఆకలి అత్యాచారాలు పడిపోతున్న రూపాయి విలువ పెరిగిపోతున్న నిత్యవసర ధరలు మసకబారుతున్న దేశం ప్రతిష్ట చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రజా ప్రయోజన ఎజెండాను ప్రకటించి దేశ స్థాయిలో భారత రాష్ట్ర సమితి స్థాపించడంతో బిజెపికి నిద్ర కరువైంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో కేసీఆర్ ని ఢీకొనలేక అక్రమ మార్గాలలో

- మిగతా 2వ పేజీలో



## కుటిల రాజకీయంతో దేశ ప్రతిష్ఠను మసకబారుస్తున్న బిజెపి

దండయాత్ర ప్రారంభించింది బిజెపి. ఇడి సిబిఐ ఐటి వంటి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ దాడులకు బెదిరింపులకు కేంద్రంలోని బిజెపి తెగబడుతుంది. దేశాన్ని బ్యాంకులను నిండా ముంచిన విజయమాల్యా నిరవ్ మోడీ వంటి బడా చోర్ లను క్షేమంగా దేశం దాటించిన బిజెపి దేశ సంపదనంతా ఆదానీ అంబానీలకు దోచిపెడుతుంది.విపక్ష ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో మొండిచేయి చూపిస్తూ అడుగడుగునా అవంతరాల సృష్టిస్తున్న బిజెపిని ప్రశ్నిస్తున్న పార్టీలను ప్రజలను దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నది అక్రమ కేసులు బనాయిస్తున్నది.ఎంతగా అణచివేసిన అంతగా పైకి లేస్తున్న తెలంగాణ పట్ల కక్ష కట్టిన కేంద్రం ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసింది. కేసీఆర్ కూతురు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని నిర్బంధాలు కేసులు ఎదుర్కొన్న కవితక్కపై అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్న బిజెపి కుట్రలను ఖండిస్తున్నాం. ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశదేశాల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు పండుగలు పాటలు కళారూపాలను ప్రచారం చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవితక్కకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని బిజెపి అక్రమ మార్గాలకు పాల్పడుతున్నది.ఒకవైపు సిట్ కు ముఖం చూపించలేక స్టేలతో తప్పించుక తిరుగుతున్న ఎమ్మెల్యేల కొనుగోలు నిందితులంతా బీజేపీ వారే. కవితక్క ధైర్యంగా ముందుకు వచ్చి విచారణకు సహకరిస్తున్నది. దీన్నిబట్టి దోషులెవరో నిర్దోషులు ఎవరో తెలిసిపోయింది.ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టు వాట్సాప్ యూనివర్సిటీ బత్తయి మీడియా బురదజల్లే కార్యక్రమాన్ని తెగబడడం ఖండిస్తూన్నాము కవితక్కను ఇబ్బందులకు గురిచేయడం ద్వారా కేసీఆర్ ని తెలంగాణ సమాజాన్ని బెదిరించి భయపెట్టాలనుకుంటున్న బిజెపి ఆటలు చెల్లవు. కవితక్క గెలుస్తుంది. తెలంగాణ సమాజం కవితక్క వెంటే ఉంటుతుంది



## అమరావతి దేశ వారసత్వ సంపద

విజయవాడ/అమరావతి/విశాఖపట్నం, డిసెంబరు 4: రాష్ట్రంలోని అమరావతి, నాగార్జునకొండ, నాగార్జున సాగర్ దేశ వారసత్వ సంపదకు ప్రతీకలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సాంఘిక, చారిత్రక, సాంస్కృతిక కలయిక ఏపీలో కనిపిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రం సకల కళల సమ్మేళనమన్నారు. తెలుగు భాష, సాహిత్యం దేశ ప్రజలందరికీ పరిచయమేనని చెబుతూ, 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్న నానుడిని ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర పర్యటనకు తొలిసారిగా వచ్చిన ఆమెకు కృష్ణాజిల్లా పోరంకిలోని ఎం.కన్వెన్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం పౌర సత్కారాన్ని ఆదివారం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్, సీఎం జగన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆమెను సత్కరించారు. అనంతరం ముర్ము మాట్లాడారు. దేశ ప్రజలందరికీ ఆశీస్సులు అందించే శ్రీ వేంకటేశ్వరుడు కొలువైన ఈ పవిత్ర భూమికి రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి నదులు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నాయని చెప్పారు. మన జీవనాడులైన నదులను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అమరావతి, నాగార్జున కొండ ప్రాంతాలు ఆధ్మాత్మిక వైవిధ్యానికి తార్కాణంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అమరావతిలో నాగార్జునుడు చేసిన బోధనలు ఎంతో గొప్పవన్నారు. ప్రపంచానికి కూచిపూడి నాట్యరీతులు ఆంధ్రప్రదేశ్ నుంచే పరిచయమయ్యాయన్నారు. నన్నయ్య, తిక్కన, ఎర్రన వంటి మహాకవులు మహాభారతాన్ని ఇక్కడే లిఖించారన్నారు. సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకం ఇప్పటికీ ప్రజాదరణను పొందుతోందన్నారు. రాష్ట్రం నుంచి వీవీ గిరి, నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి పదవిని అధిరోహించారని చెప్పారు. దేశానికి సుందరమైన త్రివర్ణ పతాకాన్ని ఈ నేల అందించిందన్నారు. ప్రముఖ కవయిత్రి మొల్ల రాసిన రామాయణం చరిత్రలో ఎంతో విశిష్టతను సంపాదించుకుందన్నారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్, సరోజినీనాయుడు వంటి మహిళలు స్వాతంత్ర్య పోరాటంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా వంటివారిని నేటి తరం గుర్తు చేసుకుంటుందన్నా రు. అంతరిక్ష విజ్ఞానానికి సంబంధించి ఇస్రోలో తెలు గు వారి సేవలు దేశానికి గర్వకారణమన్నారు. దేశాభివృద్ధిలో ఏపీ కీలక భూమిక పోషిస్తోందన్నారు. గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక, కళలకు కేరాఫ్ అడ్రసగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. దేశ భాషల్లో తెలుగు తీయనిది అని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వ్యాఖ్యానించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. దేశానికి ఏపీని ఒక లాజిస్టిక్ హబ్‌గా పేర్కొన్నారు. సీఎం జగన్ మాట్లాడుతూ ద్రౌపది ముర్ము జీవితం ప్రతి మహిళకు అదర్శనీయమన్నారు. ఆమె రాజకీయ జీవితం, ఎదిగిన తీరు మహిళా సాధికారతకు ఒక ప్రతిబింబమని కొనియాడారు. సామాజికవేత్తగా, ప్రజాస్వామ్యవాదిగా, అణగారిన వర్గాల కోసం ముర్ము అచంచలమైన సేవ చేశారన్నారు. రాష్ట్రపతి పదవికి ఆమె వన్నె తీసుకువస్తారన్నారు. ఒక గిరిజన తెగ నుంచి వచ్చిన ముర్ము... రాష్ట్రపతి పదవిని చేపట్టడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు.

### తిరుమలకు చేరుకున్న ముర్ము

రేణిగుంట: ఆదివారం రాత్రి తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ఘనస్వాగతం లభించింది. అనంతరం అక్కడి నుంచి బయల్దేరి రాత్రి 10.20గంటలకు ఆమె తిరుమలకు చేరుకున్నారు. విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికినవారిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రులు కె.నారాయణస్వామి, కొట్టు సత్యనారాయణ, ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు డీజీపీ రవిశంకర్, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, బీజేపీ నాయకుడు భానుప్రకాషరెడ్డి తదితరులున్నారు.

### తెలుగులో మాట్లాడిన ముర్ము

రాష్ట్రపతి ముర్ము తెలుగులో రెండు వాక్యాలను మాట్లాడారు. ప్రసంగానికి ముందు 'అందరికీ నమస్కారం' అన్నారు. హిందీలో ప్రసంగాన్ని ప్రారంభించిన ఆమె మధ్యలో ఒడియాలో మాట్లాడారు. ప్రసంగం మధ్యలో 'దేశ భాషలందు తెలుగు లెస్స' అనడంతో సభికులు కరతాళ ధ్వనులు చేశారు.

### రాజ్‌భవన్‌లో రాష్ట్రపతికి విందు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గౌరవార్థం గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ రాజ్‌భవన్‌లో ప్రత్యేక విందు ఇచ్చారు. విజయవాడలో పౌరసన్మానం అనంతరం రాష్ట్రపతి నేరుగా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ముర్ముకు గవర్నర్ దంపతులు, సీఎం జగన్ స్వాగతం పలికారు. ప్రత్యేక విందులో హైకోర్టు సీజే ప్రశాంత్‌కుమార్ మిశ్రా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

### చంద్రబాబు బాగున్నారా?

రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును టీడీపీ నేతలు ఆదివారం రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రపతి వారితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా 'చంద్రబాబు బాగున్నారా?' అని ఆమె అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రపతి ఎన్నికలో మద్దతిచ్చినందుకు చంద్రబాబుకు ముర్ము కృతజ్ఞతలు తెలిపారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు.

# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.. శంకుస్థాపనలతో మంత్రి సబితమ్మ బిజీబిజీ





బాలాపూర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ.....సుడిగాలి పర్యటన చేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కురుమలగూడ 10 వ డివిజన్ పరిధిలో 2 కోట్ల నలభై లక్షలు రూపాయలతో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు సబితా ఇంద్రారెడ్డి చేశారు. బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ దావూద్ ఖాన గూడ లో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. మిషన్ కాకతీయతో చెరువుల్లో పూడికతీత తీయటం ద్వారా జల కళ సంతరించుకున్నాయి.గ్రామాల్లో చెరువులు నిండితే రైతులకు మేలు జరుగుతుండగా,పట్టణాల్లో చెరువులు నిండి కాలనీల్లో నీరు చేరుతుంది...ఆ సమస్య పరిష్కారంలో భాగంగా కట్ట మరమ్మతులు చేపట్టి నియోజకవర్గములో చెరువులను సుందరికరిస్తున్నాం. అందులో భాగంగా ఇప్పటికే సంద చెరువు ప్రజలకు అందుబాటులో రాగా,మంత్రాల చెరువు,పెద్ద చెరువు, బడంగ్ పేట్ లో పోచమ్మ కుంట,కుమ్మరి కుంట,కుర్మల్ గూడ లలో కూడా చెరువుల సుందరికరణ పనులు చేపడుతున్నాం. ఆర్ సి ఐ నుండి తుర్కయంజాల్ వరకు140 కోట్లతో 100 ఫీట్ల రోడ్డు పనులకు సంభందించి టెండర్ ప్రక్రియ పూర్తి కావొస్తుంది. సిఎస్ఆర్ కింద మేఘా సంస్థ నియోజకవర్గములో 12 కోట్లతో పాఠశాల నిర్మాణాలకు ముందుకురావటం ఎంతో అభినందనీయం.. మీర్ పేట్ లెనిన్ నగర్ తో పాటుగా బడంగ్ పేట్ లో మూడు నుండి నాలుగు కోట్ల రూపాయలతో పాఠశాల భవన నిర్మాణం చేపడుతున్నాం. బడంగ్ పేట్ పాఠశాల రోడ్డు విస్తరణ తర్వాత ఆటస్థలం లేకుండా పోతుంది.దాంతో క్రీడా మైదానం పక్కన విశాలమైన స్థలంలో నూతన భవనం నిర్మించటానికి శంకుస్థాపన చేయటం జరుగుతుంది.గ్రంథాలయాము కూడా పక్కనే ఉంది.పెయింటింగ్ ఫర్నిచర్ కూడా పూర్తి చేసి మార్చి నెల వరకు అందుబాటులో తేవాలి. మన ఊరు మన బడి లో కార్యక్రమంలో భాగంగా పాఠశాలల రూపురేఖలు మార్చే గొప్ప కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టడం ఎంతో గొప్ప విషయం అన్నారు. పెద్ద ఎత్తున సి ఎస్ ఆర్ నిధులు నియోజకవర్గానికి వచ్చేలా కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కే టి ఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు. బాలాపూర్ లో కూడా 3 కోట్లతో పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. త్వరగా పూర్తి అయ్యేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి. బాలాపూర్,నాదర్గుల్ పాఠశాలలు మన ఊరు మన బడి కింద అభివృద్ధి పనులు జరుగుతున్నాయి... నియోజకవర్గములో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు.

# ప్రశ్నిస్తే కూలుస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారని మాట్లాడుతున్నారు. ఇదేం పద్ధతి? భారతదేశం కోరుకున్నది ఇదేనా? మహాత్మాగాంధీ నాయకత్వంలో వేలాది మంది ఉరికంబాలు ఎక్కి, ఉద్యమించి స్వాతంత్ర్యం తెచ్చుకున్నది ఈ దిక్కుమాలిన రాజకీయాల కోసమేనా?" అని కేసీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధిని ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం ఓర్వడంలేదని, అందుకే రాష్ట్రంపై కన్నెర్ర జేశారని, ఎఫ్‌ఆర్‌బీఎం కోత విధించారని, ప్రగతిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఒక ప్రధాని, కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన పనేనా ఇది? అని నిలదీశారు.

### 3 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నష్టపోయాం..

తెలంగాణకు కేంద్రం సహకరించకపోవడంవల్ల రూ.3 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నష్టపోయామని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు రూ.62 వేల కోట్ల బడ్జెట్ ఉంటే, ఇప్పుడు అది రూ.2.50 లక్షల కోట్లకు పెరిగిందని, జీఎస్‌డీపీ రూ.5 లక్షల కోట్ల నుంచి రూ.11.50 లక్షల కోట్లకు పెరిగిందని చెప్పారు. కేంద్రం సహకరించి ఉంటే జీఎస్‌డీపీ రూ.14.50 లక్షల కోట్లకు చేరేదని పేర్కొన్నారు. తెలంగాణతోపాటే కేంద్రంలో ఒక ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఏడేళ్లలో వారు తెలంగాణలా దేశాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకోవడం వల్లే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లాగే కేంద్ర ప్రభుత్వం కూడా పనిచేస్తే దేశం బాగుపడేదని అన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు ఆధారమైన కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని తాను స్వయంగా కేంద్రానికి 150 దరఖాస్తులు పెట్టుకున్నా తేల్చలేదని తెలిపారు. నదీ జలాల్లో వాటా తేల్చడానికి ఎనిమిదేళ్లు సరిపోలేదా? అని ప్రశ్నించారు. ఈ రకమైన విధానంతో ముందుకుపోతే ప్రాజెక్టులకు అనుమతులు వచ్చేదెప్పుడు? వాటిని కట్టేదెప్పుడు? అని ప్రశ్నించారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా తామిస్తామంటే, తామిస్తామని కాంగ్రెస్, బీజేపీ హామీలిచ్చాయని, ఇప్పుడు ఎటు పోయాయని నిలదీశారు. ఈ ప్రాజెక్టును 90 శాతం తామే పూర్తిచేశామన్నారు. ఈ జిల్లా వాళ్లే కొందరు కేసులతో ఆటంకపరుస్తున్నారని, అయినా అన్నింటినీ ఛేదించి త్వరలోనే పూర్తిచేస్తామని తెలిపారు.

### ఒకనాడు పాలమూరును చూసి దుఃఖించాం

సమైక్య పాలనలో వెనకబడ్డ పాలమూరులో ఆనాడు తాను, ప్రొఫెసర్ జయశంకర్, లక్ష్మారెడ్డితో కలిసి నారాయణపేట నుంచి వస్తుంటే మార్గమధ్యంలో అడవిలో చెట్లు కూడా బక్కపడ్డ అంశాన్ని చెప్పుకొని దుఃఖించామని కేసీఆర్ తెలిపారు. ఈ బాధలు ఏనాడు తీరతాయని ఆవేదన చెందామని గుర్తుచేశారు. ఈరోజు ఎటు చూసినా పాలమూరు పచ్చబడిందని, 25 నుంచి 30 లక్షల ఎకరాల్లో పంటలు పండే పచ్చపాలమూరుగా మారిందని వివరించారు.



ఇందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పచ్చబడ్డ పాలమూరుపై పాటలు రాయాల్సిందిగా గోరటి వెంకన్నకు, సాయిచంద్‌కు తాను సూచించానంటూ ఆ పాటను కేసీఆర్ స్వయంగా పాడి వినిపించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి రూ.15 కోట్ల చొప్పున ఏఎస్‌డీపీ నిధులను అదనంగా కేటాయిస్తున్నామని ప్రకటించారు. సొంత జాగా ఉన్నవారికి ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలు ఇస్తామని, నియోజకవర్గానికి వెయ్యి ఇళ్లు ఇస్తామని, గొర్రెల పథకం అమలు చేస్తామని వెల్లడించారు. "నేను మీతో ఉంటా. మీరు నాతో ఉండాలి" అని ప్రజలను కోరారు. బహిరంగ సభలో మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీలు మన్నె శ్రీనివాసరెడ్డి, పి.రాములు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. కాగా, బహిరంగ సభ విజయవంతం కావడంపై జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతల్లో ఆనందం వ్యక్తమైంది. అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, జనం తరలిరావడంతో సభామైదానం కిక్కిరిసింది.

### ఆ రెండు పార్టీలు ఏం చేశాయి?

తెలంగాణ వంటి మంచినీటి పథకం దేశంలో ఏ రాష్ట్రంలోనూ, గుజరాత్‌లో సైతం ఎందుకు ఏర్పాటు చేయలేదని కేసీఆర్ ప్రశ్నించారు. గుజరాత్‌లో 24 గంటల కరెంటు పథకం అమలవుతుందా? అని నిలదీశారు. దంభాచారాలే తప్ప.. బీజేపీ, కాంగ్రెస్ దేశానికి ఏంచేశాయని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవడం కోసం, జాతి జీవనాన్ని కలుషితం చేస్తున్న, చిల్లర రాజకీయ లక్ష్యాల కోసం ఉన్మాదాన్ని, విద్వేషాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టి, ప్రజల మధ్య చీలిక తెచ్చి అబద్ధాల ఒరవడి సృష్టించి, మేలైన నాయకులను ఇబ్బందులు పెట్టి ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయించే దౌర్జన్యపూరితమైన, దుర్మార్గమైన విధానాన్ని నేడు చూస్తున్నామని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి ఎక్కడో ఒకచోట బెబ్బులి దెబ్బ పడాలన్నారు. "మొన్న హైదరాబాద్ కు వచ్చిర్రు దొంగలు. టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చీల్చి, పుల్ల పెట్టి, ప్రభుత్వాన్ని అస్థిరపరిచి కిందమీద చేస్తామని వస్తే.. అణగబట్టి, దొరకబట్టి జైల్లో వేసినం" అని సీఎం చెప్పారు. ఎక్కడో ఒక చోట నుంచి దేశంలో తిరుగుబాటు ప్రారంభం కావాలన్నారు. ఆనాడు మనం తెగించకపోతే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. మహాత్మాగాంధీ నాయకత్వంలో వేలమంది లక్షల మంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాటం చేసి ఉండకపోతే మనం ఈనాటికీ బానిసలుగానే ఉండేవాళ్లమన్నారు. తెలంగాణ లాగే దేశాన్ని అభివృద్ధి చేయడం కోసం జాతీయ రాజకీయాల్లోకీ బీఆర్‌ఎసతో వెళదామా అని సభావేదిక నుంచి జనాన్ని ప్రశ్నించారు. జనంతో "వెళ్లాలి.. వెళ్లాలి" అని ఆమోదం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తాను మహబూబ్‌నగర్ ఎంపీగా సాధించానని, ఈ గౌరవం, కీర్తి ఎప్పటికీ పాలమూరుకే దక్కుతుందని ప్రకటించారు.

### ఇక్కడ కూడా మల్లన్న గాలి బాగుందే

మహబూబ్‌నగర్ టౌన్: టీఆర్‌ఎస్ సభలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేల పేర్లను సీఎం కేసీఆర్ ప్రస్తావిస్తూ.. మంత్రి మల్లారెడ్డిని 'టైగర్ మల్లారెడ్డి' అనగానే సభికుల నుంచి హర్షద్వానాలు వినిపించాయి. దీంతో "సూడవోతే మల్లన్న గాలే బాగున్నది" అని సీఎం అన్నారు. దీంతో సభలో నవ్వులు విరిశాయి.

# కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ముహమ్మద్ నసీర్ ను సన్మానించిన జువ్వాడి బ్రదర్స్



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 04 : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా ఇటీవల నియమితులైన కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముహమ్మద్ నసీర్ ను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి టిపిసిసి డెలిగేట్ జువ్వాడి నర్సింగ రావు మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది.జువ్వాడి నర్సింగరావు, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పడుతున్న కష్టాన్ని గుర్తించి తెలంగాణ కాంగ్రెస్ అధిష్టానం ముహమ్మద్ నసీర్ ను కో ఆర్డినేటర్ గా నియమించినట్లు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ముహమ్మద్ నసీర్ మాట్లాడుతూ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా నియమితులయ్యేందుకు సహకరించిన జువ్వాడి బ్రదర్స్ కి మరియు కాంగ్రెస్ కుటుంబంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.కో ఆర్డినేటర్ బాధ్యతను ఒక దీక్షలాగా తీసుకుని కర్తవ్యంతో కూడిన బాధ్యతగా భావిస్తూ పార్టీ ఉన్నతి కోసం ఆమోదయోగ్యమైన రీతిలో కృషి చేస్తాను అని ముహమ్మద్ నసీర్ పేర్కొనడం జరిగింది... ఈ సన్మాన కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి పిసిసి డెలిగేట్ జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నయీం, పట్టణ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు రిజ్వాన్ పాషా, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు వసీమ్,ముహమ్మద్ ముజ్బిత్,హమీద్,కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వాసం అజయ్ లు మరియు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా చెరువుల సుందరీకరణ: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పదో వ డివిజన్ లో రెండు కోట్ల 40 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి నేడు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి కుర్మల్గుడ వాధే సనా జేన్నారం అపార్ట్మెంట్ లలో పక్ డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్ల నిర్మాణం కొరకై మరియు డంపింగ్ యార్డ్ ను ఒక కోటి 40 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కోటి రూపాయల నిధులతో కుర్మాలు గుడా చెరువు సుందరీకరణ పనులు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ బాద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్ మరియు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్ మరియు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గడికోట రామాలయం గుడి మాన్యాన్ని కాపాడుకొని తీరుతాం: అందెల

**హిందూ శక్తి - ధర్మాన్ని అందరం కాపాడుకోవాలి**

**ౘమహేశ్వరం రామాలయం భూకబ్జాపై శ్రీరాములు ఆగ్రహం**

**ఓ వర్గానికి కొమ్ము కాస్తున్నారని మంత్రి సబితమ్మపై ఆగ్రహం**

**గడికోట భూఆస్తి శ్రీరాములోరిదే - అందెల**

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ :మహేశ్వరం పట్టణంలోని గడికోట రామాలయం గుడి మాన్యాన్ని కాపాడుకునేందుకు హిందువులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. ఇవాళ శ్రీ రాజరాజేశ్వరాలయంలో అయ్యప్ప స్వాములు హిందూ బంధువులతో సమావేశమయ్యారు. అనంతరం గడికోటలో రామాలయం భూమిని సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. దేవుని భూములను కబ్జా చేస్తున్న ఓ వర్గానికి స్థానిక ఎమ్మెల్యే మంత్రి సబితా ఇంద్రారెడ్డి కొమ్ము కాస్తూ హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు. హిందూశక్తి ధర్మాన్ని నాశనం చేయాలని చూస్తే ఔరంగజేబ్ కు పట్టిన గతే నేటి పాలకులకు పడుతుందని హెచ్చరించారు మహేశ్వరం నియోజకవర్గంలో ఏ ఆలయ ప్రతిష్టను దెబ్బ తీయాలని చూసినా సహించబోమని తీవ్రంగా హెచ్చరించారు అందెల శ్రీరాములు యాదవ్ ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంస్థలు బజరంగ్ దళ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ హిందూ వాహిని విశ్వహిందూ పరిషత్ సహా బీజేపీ బీజేవైఎం నాయకులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్‌గా వేముల రాము

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈ రోజు మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32 వ డివిజన్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ గా వేముల రాము ని మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32 వ డివిజన్ టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గా దండుగుల కిరణ్ ని నియమించి నియకమపత్రము ఇవ్వటం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ అర్కల కామేష్ రెడ్డి మరియు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ 32వ డివిజన్ కార్పొరేటర్ వేముల నరసింహ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం మరియు మీర్పేట్ తెరాసాపార్టీ పలువురు సీనియర్ నాయకులు 32 వ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరంలో పాల్గొన్న చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి

జీడిమెట్ల, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని భూమ్ రెడ్డి కాలనీలో స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి ఏర్పాటు చేయించిన ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొని ఈ ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో బలవంత్ రెడ్డి గారు, కాలనీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, పెద్దమల్లేష్, బిక్షపతి, నార్లకంటి ప్రతాప్, శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్యార్మి షరీఫ్ పండగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కరరావు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ టాక్సీ స్టాండ్ ఆవరణలో ఆదివారం లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ నిర్వహించిన గ్యార్మి షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు , మరియు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గార్మి పండగ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, సీనియర్ నాయకులూ అన్నభిమోజు నాగార్జున చారి, ఖాజా మొహినుద్దీన్, కౌన్సిలర్లు మొహమ్మద్ ఇలియాస్, వంగాల నిరంజన్ రెడ్డి, బంటు రమేశ్, పత్తిపాటి నవాబ్, తిరుమలగిరి వజ్రం, తాళ్ళపల్లి రవి, డబ్బికర్ మల్లేష్ పాల్గొన్నారు.



### నూతన గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్ ముదిరాజ్‌ను సన్మానించిన తిమ్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మల్లమారి రవీందర్

సిద్దిపేట వార్త మిర్రర్ : నూతనంగా నియామకమైన గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్ ముదిరాజు ను తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మల్ల మరి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కుకునూరు పల్లి ఏ ఎస్ఐ సువర్ణ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ హరీష్ కుమార్ , వార్డు సభ్యులు సాదు పల్లి కనకసేన గౌడ్ ,పాతకోటి లింగం, పంచాయతీ సెక్రటరీ మల్లారెడ్డి , నాయకులు తల్పేట్ల అండాలు,నర్సింహులు, కనకయ్య, బుచ్చవ్వ మరియు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



### వివాహ వేడుకకు హాజరై వధూవరులని ఆశీర్వదించిన సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : ఆత్మకూరు మండలం వైబిఆర్ గార్డెన్ లో చెల్లేరు గ్రామానికి చెందిన వడ్లకొండ రాములు గౌడ్ గారి కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్



### శ్రామిక నగర్ లో సగర సంఘం కార్యాలయం ప్రారంభించిన సగర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం

యాదాద్రి వార్త మిర్రర్ : శ్రామిక నగర్ మౌలాలి సగర సంఘ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సగర సంఘం కార్యదర్శి గౌరెక్క సత్యం పాల్గొని నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మర్రి కుంట శ్రీనివాస్ సగర ఎర్రం శెట్టి ఆంజనేయులు క్యాసాని వెంకటస్వామి సురేష్ సాగర్ సిద్ది రమేష్ సాగర్ సాయిలు బాలరాజు కృష్ణ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు



### విప్ అరికెపూడి గాంధీతో కలిసి మహబూబ్నగర్ సభకు బయలుదేరిన యువనేత దొడ్లో రామకృష్ణ గౌడ్

ఆల్విన్ కాలనీ, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : శేర్లింగంపల్లి శాసనసభ్యులు గౌరవ ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీతో కలిసి యువనేత దొడ్లో రామకృష్ణ గౌడ్ మహబూబ్నగర్ లో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు డివిజన్ పరిధిలోని నాయకులు కార్యకర్తలతో తరిలారు. ఈ కార్యక్రమంలో 124 డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, వాలి నాగేశ్వరరావు, రవీందర్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



### విద్యను అందరికీ అందించడమే కెసిఆర్ లక్ష్యం: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ దావూద్ ఖాన్ గుడా లో మూడు కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న పాఠశాల భవనానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి మంత్రి మాట్లాడుతూ అందరికీ విద్యలో భాగంగా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అన్ని వర్గాల వారికి నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు కార్యక్రమంలో బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ స్థానిక కార్పొరేటర్ స్వర్ణ గంటి అర్జున్ మరియు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులని ఆశీర్వదించిన రాష్ట్ర బిజెపి నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణ కేంద్రంలో సాయి కన్వెన్షన్ హాల్లో బస్వాపురం గ్రామ మాజీ సర్పంచ్ రసాల వెంకటేష్ యాదవ్ గారి కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో ముక్కెర్ల వెంకటేష్ యాదవ్ రాసాల వెంకటేష్ యాదవ్ శ్రీకాంత్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## నూతన గ్రంథాలయ చైర్మన్ పాలకవర్గానికి మంత్రి అభినందనలు

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : నూతన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులు అయిన ఇబ్రహీంపట్నం నియోజవర్గానికి చెందిన సత్తు వెంకటరమణరెడ్డి ఆదివారం నాడు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.చైర్మన్ గా నియమించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ పాలకవర్గానికి మంత్రి అభినందించారు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చిలుకూరు చాందిని గార్డెన్ లో పత్తి కృష్ణ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ( గురుస్వామి ) ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబ్, శ్రీనివాస్, మురళీకృష్ణ, మహేందర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీ ఎంపిక



మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ మిర్యాలగూడ మండల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పాల్వాయి శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శిగా మలిగిరెడ్డి ప్రతాపరెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సమావేశం ఆదివారము టీచర్స్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గోపబోయిన నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు బక్కా శ్రీనివాస్ చారి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, అడావత్ చిన వెంకన్న, జిల్లా క్రీడల విభాగ కన్వీనర్ బెడదూరి సురేందర్ రెడ్డి, జై. సైదులు, కే. ప్రశాంతి, సిహెచ్. శ్రీనివాస్ చారి, ఎల్.కోటా నాయక్, .అమరయ్య, పి,మంగళ నాయక్, ఎల్. రాగ్యా, సిహెచ్. జానయ్య, టి. యోగేందర్, డి. శ్రవణ్ విజయ్ కుమార్, జి. బాబు మరియు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 100 కార్లతో సీఎం కేసీఆర్ సభకు బయలుదేరిన కుత్బుల్లాపూర్ గులాబీ శ్రేణులు

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఆధ్వర్యంలో 100 కార్లతో ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ బహిరంగ సభకు గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డి భూపతిరెడ్డి అధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు ఎంపీ రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన నాయీ బ్రాహ్మణ సంగం బాధ్యులు



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కార్పొరేట్ సలూన్లు ఏర్పాటును వ్యతిరేకిస్తూ 27 రోజుల నుండి సంకల్ప దీక్ష నిర్వహిస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సంగం బాధ్యులు ఆదివారం బోయిన్ పల్లి లోని గాంధీయన్ ఐడియల్ సెంటర్ లో టిపిసిసి ప్రతినిధి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు,మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి ని మరియు జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి నాయీ బ్రాహ్మణులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అదే విధంగా వారి డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్ నాయి ,పరమేష్ నాయి, రేనయ్య నాయి, పంబి శ్రీనివాస్ నాయి, ప్రభాకర్ నాయి, నాగరాజు నాయి, చంటినాయి, రాజు నాయి, తులసి రామ్ నాయి మరియు కుత్బుల్లాపూర్ నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 9కోట్ల 6 లక్షల ఆర్ & బీ నిధులతో మిర్యాలగూడలో రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భాస్కరరావు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : అభివృద్ధి, ప్రజాసంక్షేమమే టీఆర్ఎస్ సర్కారు 'తారక'మంత్రం అని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అభివర్ణించారు. పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో రూ. 9కోట్ల 6 లక్షల ఆర్ %డ% బీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆదివారం శంకుస్థాపన చేశారు. నందిపాడు బై పాస్ రోడ్డు నుంచి ఐలాపురం వరకు, అద్దంకి హైవే నుంచి గోగువారిగూడెం వయా అన్నపురెడ్డి గూడెం వరకు మొత్తం 13కిలోమీటర్ల దూరం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.5కోట్ల 10లక్షల ఆర్ %డ%బీ నిధులు, అద్దంకి హైవే రోడ్డు (రవీంద్ర నగర్) నుంచి చిల్లాపురం రైల్వే ట్రాక్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి మొత్తం 2.2 కిలో మీటర్ల దూరానికి రూ.3కోట్ల 96 లక్షల ఆర్ %డ%బీ నిధులు లభించినట్టు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి లో పార్టీలకు అతీతంగా అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతున్నట్టు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో రూ.18కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను చేపడుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా, 15వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన రూ.2కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేసినట్టు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో 7వేల ఎల్ఈడీ వీధి దీపాలను అమర్చేందుకు నిధులు మంజూరు చేయించినట్టు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో అస్మదీయులు...తస్మదీయులనే భేదాలు తమకు లేవని భాస్కర్ రావు పునరుద్ఘాటించారు. పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. కరోనా కష్టకంలోనూ ప్రతినెలా గ్రామాల అభివృద్ధి కోసం రూ.339 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.148 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. పట్టణాల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే ధృడ సంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో నాలాల పరిశుభ్రత, పొదలు,పిచ్చి మొక్కల తొలగింపు, విద్యుత్ దీపాల పర్యవేక్షణ, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయుట,పార్కు పరిశుభ్రత, అక్రమ నిర్మాణాల తొలగింపు తదితర పనులను మున్సిపల్ అధికారులు నిరంతర ప్రక్రియగా భావించి నిర్వహించాలని సూచించారు. వార్డు కౌన్సిలర్లు,వార్డు ఇంఛార్జీలు తమ వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే బాధ్యతాయుతంగా పరిష్కరించాలని అన్నారు. గతంలో నిర్వహించిన పట్టణ ప్రగతిలో భాగంగా పెండింగ్ లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నదని అన్నారు. జిల్లా మంత్రికి రూ.2కోట్లు, కలెక్టర్ కు కోటి రూపాయలు, జిల్లా మంత్రి అంగీకారం మేరకు సీడీఎఫ్ (నియోజకవర్గ అభివృద్ధి నిధి) నుంచి ఖర్చు చేసేందుకు ఎమ్మెల్సీ,ఎమ్మెల్సీలకు ప్రభుత్వం అధికారాలు మంజూరు చేసిందన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు. ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు కోసం వేచి చూడకుండా పట్టణ ప్రగతిలో భాగంగా అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేసేందుకు సీడీఎఫ్ నిధులు ఉపకరిస్తాయని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని భాస్కర్ రావు అన్నారు. రెండేండ్లలో రూ.766కోట్ల 12లక్షల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. డీఎంఎఫ్టీ ద్వారా మున్సిపాలిటీల్లో చెత్త,చెదారం సేకరణ కోసం కోటి 67 లక్షల రూపాయలతో ట్రాక్టర్లు, ఆటోలు, జేసీబీ కొనుగోలు చేసి పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. పట్టణంలో పే అండ్ యూజ్ వి%ూ

## అన్నపూర్ణేశ్వరి ఆశ్రయంలో గీతా జయంతి మహోత్సవం ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : నారాయణపూర్ మండల కేంద్రంలో అన్నపూర్ణేశ్వరి ఆశ్రయంలో గీతా జయంతి మహోత్సవం సందర్భంగా గీత పారాయణం, గీత హోమం, భగవద్గీత ప్రచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ హరిహర సచ్చిదానంద రామచంద్ర యోగేశ్వర్లు, అన్నపూర్ణేశ్వర ఆశ్రమం కక్కిరేణి శ్రీశ్రీశ్రీ భజన నంధాయోగి మాతాజీ, బండ సోమరం బ్రహ్మానంద స్వామీజీ హాజరయ్యారు. అనంతరం నల్లగొండ వస్తువులు కీర్తిశేషులు గూడూరు యాదిరెడ్డి– సోమమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు గూడూరు బుచ్చిరెడ్డి – వరలక్ష్మి దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, సోనబోయిన ఐలయ్య స్వామి,దూసరి వెంకటేష్ గౌడ్ స్వామి, చిలివేరు బిక్షం స్వామి, ఏపూరి మహేష్ స్వామి, జ్ఞానేశ్వర్ చారిస్వామి, చిత్తపురం అయ్యప్ప స్వామిభక్త బృందం, అయ్యప్ప స్వాములుగ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎయిర్‌ఫోర్స్ సొసైటీ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి పూర్తి సహకారం


## దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ కమాడెంట్ చంద్రశేఖర్




వార్త మిర్రర్, మల్కాజ్గిరి : ఎయిర్ ఫోర్స్ సొసైటీ అభివృద్ధి తోపాటు సొసైటీ సభ్యుల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తానని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ కమాండెంట్ ఎయిర్ మార్షల్ బి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నేరేడ్మెట్ లోని వాయుపురిలో ఎయిర్ ఫోర్స్ అసోసియేషన్ తెలంగాణ అండ్ ఆంధ్ర ప్రదేశ్ శాఖల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఎయిర్ ఫోర్స్ వాయుపురి శాఖ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ విన్ కమాండర్ టీజే రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎయిర్ ఫోర్స్ అసోసియేషన్లు సొసైటీలు నిస్వార్ధంగా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కాలనీ అభివృద్ధి పనులు బాగున్నాయని అభినందించారు. సభ్యుల సహకారం తో అసోసియేషన్ మంచి మంచి కార్యక్రమాలను పేట చేపడుతూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. గౌరవ అతిథి గా విచ్చేసిన బేగంపేట ఎయిర్ఫోర్స్ స్టేషన్ గ్రూప్ కెప్టెన్ స్టేషన్ కమాండర్ మనోరంజన్ దాస్ మాట్లాడుతూ అసోసియేషన్ లను మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా సభ్యులంతా వైస్ ప్రెసిడెంట్ అయిన రిటైర్డ్ వింగ్ కమాండర్ టి వాసుదేవ రెడ్డి సహకారంతో ఇది జరిగింది. అనంతరం అత్యున్నత శౌర్య పురస్కారం మహా వీర్ చక్ర ఏకైక రశీదు అయిన రిటైర్డ్ ఎయిర్ వైస్ మార్షల్ %జు% పార్కర్ నాన్–జెనేరియన్ (90 సంవత్సరాల వయస్సు పూర్తి) సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. అతనితో పాటు అతని భార్య షిర్లీ పార్కర్ , కుమార్తె షాలిని ఉన్నారు. అదనంగా 13 మంది అక్టోజెనేరియన్లు (80 ఏళ్లు నిండినవారు) ప్రతి ఒక్కరికి మెమెంటో, పుష్పగుచ్ఛం , శాలువాతో నిర్వాహకులు ఘనంగాసత్కరించారు. అంతకు ముందు శిల్పకళా అకాడమీకి చెందిన శిల్ప సమర్పించిన చిన్నారులు, మహిళల నృత్యాలు, పాటల సాంస్కృతిక కార్యక్ర మాలు అందరిని ఆకట్టుకున్నాయి. అసోసియేషన్ సభ్యులు సిబిఆర్ ప్రసాద్, డబ్ల్యుఓ బుచ్చిరెడ్డి అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం మొత్తాలను విరాళంగా అందించారు. ప్రెసిడెంట్ వారిని సన్మానించారు. అదనంగా సభ్యుడు టిబి రావు అందించిన సేవలకు ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అతని భార్యను సత్కరించారు. రాష్ట్రపతి సంజ్ఞను గుర్తించి టిబి రావుకు పుష్ప గుచ్ఛం అందజేశారు. సమావేశానికి దాదాపు 60 మంది సభ్యుల జీవిత భాగస్వాములతో సహా దాదాపు 350 మంది హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి కృతజ్ఞతతో సమావేశం ముగిసింది. కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసినందుకు వాయుపురి సొసైటీ సిబ్బందిని, పాలక న్యాయవాది సభ్యులను రాష్ట్రపతి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఎయిర్ ఫోర్స్ అకాడమీ అధికారులు అసోసియేషన్ల సొసైటీల సభ్యులు అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ భక్తి మార్గంలో నడవాలని కోరుకుంటున్నాం : తీగల కృష్ణారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈదులకంటి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలి కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్న మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలొ మాట్లాడుతూ నిత్యజీవితంలో చెడు వ్యసనాలను దూరం చేసి మంచి అలవాట్లను నేర్చుకొని మంచి మార్గంలో ఉండడానికి అలవాటు పడతారు భక్తి మార్గంలో రోజు అయ్యప్ప స్వామి స్మరిస్తూ ఉండాలి అప్పుడే మనం భక్తి మార్గంలో నడుస్తామని అన్నారు





## నవాబ్ ఆధ్వర్యంలో గ్యార్మి లో పాల్గొన్న గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం అంబేద్కర్ నగర్ పరిధిలో నవాబ్ ఆధ్వర్యంలో గ్యార్మి లో పాల్గొన్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ( గురుస్వామి ) ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, సింగారం మల్లేష్, చందు, మురళీకృష్ణ, సంతోష్ తదితర బీ ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం బహదూర్ పల్లి పరిధిలో 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి సోదరుడు రావుల వరప్రసాద్ కూతురు గృహప్రవేశానికి హాజరైన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## డి. పోచంపల్లి గ్రామ బొడ్రాయి పునఃప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

దుండిగల్, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : డి పోచంపల్లి గ్రామంలో వైభవంగా జరుగుతున్న బొడ్రాయి పునఃప్రతిష్ఠ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువా తో సత్కరించి జ్ఞాపిక ను అందచేశారు. మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, రమా మాధవ రెడ్డి కౌన్సిలర్లు, బొడ్రాయి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చంద్రగిరి నగర్ పరిధిలో జిల్లా ప్రజా పరిషత్ సంగారెడ్డి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ ఎల్లయ్య నూతన గృహప్రవేశంలో పాల్గొన్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ( గురుస్వామి ) ఈ కార్యక్రమంలో నవాబ్, చందు, మురళీకృష్ణ, మహేందర్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బోరు బావి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన కార్పొరేటర్లు రావుల శేషగిరి, కొలుకుల జగన్

చంద్రగిరి నగర్, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చంద్రగిరి నగర్ పరిధిలో పోచమ్మ గుడి ఆవరణలో బోరు బావి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా పూజలు నిర్వహించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ( గురు స్వామి ) జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ ఈ కార్యక్రమంలో చందు, మురళీకృష్ణ ,విజయ్ కుమార్, వెంకటేష్, స్క్రాప్ వెంకటేష్, ప్రవీణ్, మహేందర్ ,ఊర్మిళ తదితర బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అబ్దుల్ సమ్మద్ ఆధ్వర్యంలో గార్వి షరీఫ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్

ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని తారకరామ్ నగర్లో తెరాస పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ సమ్మద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నిర్వహించిన గార్వి షరీఫ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ విచ్చేసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాజా, ఫారీద్, పెద్ద ఖాజా, చోట ఖాజా, కరీమ్, తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం కమిటీ అధ్యక్షునికి ఘన సన్మానం

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 04 : ఇటీవల జరిగిన మర్కాజి ఇంతేజామి ముస్లిం కమ్యూనిటీ ఎన్నికలలో అధ్యక్షుడిగా గెలుపొందిన మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తో పాటు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ని ఆదివారం సుల్తాన్ పుర యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని జమాల్ మసీద్ లో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి సహాయ సహకారాలు అందిస్తామని యూత్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పుర యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## డి.పోచంపల్లి బొడ్రాయి పండుగలో పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డి.పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తాజ్పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

### తాజ్పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామానికి కావలసిన నిధులు విడుదల చేయాలని మా గ్రామానికి సహాయ సహకారాలు ఉండాలని టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్. ఉప సర్పంచ్ ర్యాకల సంతోష ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు




## డిస్ట్రిక్ట్ సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్ విజేతలకు షీల్డ్ లను అందించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలో సిద్ధార్థ హైస్కూల్ లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న జిల్లాలో ఉన్న స్కూల్స్ పార్టిసిపెంట్స్, స్టూడెంట్స్, స్కూల్ యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలియజేసి విజేతలకు షీల్డ్ లను అందించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి మరియు డీ.ఈ.ఓ విజయకుమారి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెన్స్ బలరాం, కోటిరెడ్డి, యాదగిరి, డీ.ఎస్.ఓ శ్రీనివాస్ రెడ్డి, ఎం.ఈ.ఓ ఆంజనేయులు, ఎం.ఆర్.పి రమేష్ మరియు జిల్లాలో ఉన్న స్కూల్స్ టీచర్స్, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన శ్రీరాములు కుటుంబానికి ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని 11వ వార్డు ప్రేమ్ నగర్ కాలనీకి చెందిన తాడేం శ్రీరాములు అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి చనిపోయిన విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ దహన సంస్కారాల కోసం తక్షణ సాయంగా రూ.5000 వేల ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా మృతుని భార్య కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మానయ్య, రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, అప్కారి వెంకటేష్, జంతుక రాజు, మస్న గిరి, లక్ష్మణ్,జితేందర్ తదితరులు పాల్గొన్నారు



## జూప్ కేప్ ప్రారంభించిన మున్సిపాలిటీ కన్వీనర్ డాక్టర్ పత్య నాయక్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీలో చరికొండ గ్రామ వాస్తవ్యులు సాప కృష్ణ మరియు శివ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూఫ్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమనగల్ మున్సిపాలిటీ కన్వీనర్ పత్య నాయక్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పల రాములు, రూప o వెంకటరెడ్డి, పూసల సత్యం, పూసల భాస్కర్, వడ్డేమోని శివకుమార్, జంతుక అల్లాజీ ,యాదయ్య, పర్వతాలు, శేఖర్, లాలయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



## రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మాజీ బీసీ కమిషనర్ తల్లోజు ఆచారి

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : హైదరాబాద్ కర్మన్ ఘాట్ లో మాడుగుల మండలానికి చెందిన శివరాజ్,వరుణ్,గోవర్ధన్,మల్లేష్ వారి ఆతిథ్యం రెస్టరెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో షిప్ గేట్ చైర్మన్ బాలరాజు యాదవ్ మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు ఆచారి టిఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## టీఎస్ ఏఐడిసిఎల్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన విజయసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఇటివలే నియమితులైన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి మిర్యాలగూడ పట్టణంలోని వైదేహి వెంచర్ లో ఆదివారం తిప్పన నివాసంలో కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేసి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధనవత్ చిట్టిబాబు నాయక్, నాయకులూ అన్నభిమోజు నాగార్జున చారి, నూకల హనుమంత్ రెడ్డి, కొండేటి సిద్దయ్య, మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య గత కొద్ది అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మృతి చెందడం జరిగింది, లక్ష్మయ్య మృతి చెందిన విషయం చైర్మన్ రాఘవేందర్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా తక్షణమే 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ సభ్యుల ద్వారా చేయించడం జరిగింది. గ్రామ మాజీ ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి,రామచంద్రయ్య, పరుష రాములు, ఆంజనేయులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఆవ గణేష్, హసన్, షఫీ హాజరయ్యారు



## వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన తీగల

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : శ్రీ సత్యనారాయణ గార్డెన్ లో జరిగిన సప్పిడి నరసింహ ముదిరాజ్ కుమారుడు సాయి కుమార్ శ్రీవాణి ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి గారు



## లిబూరం అభినవ్ ను పరమర్శించిన పేట భాస్కర్.

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 04 : మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరం అభినవ్ సతీమణి బూరం రమక్క ఈమధ్యనే అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆదివారం తన నివాసంలో పరమర్శించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ రమక్క మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రమక్క గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ఉద్యమాలలో ప్రత్యక్ష పరోక్షంగా పాల్గొన్నటువంటి పోరాట యోధురాలు రమక్క మరణం దళిత బహుజన సమాజానికి తీరని లోటని రమక్క స్ఫూర్తిని కొనియాడారు. దళిత బహుజన ఉద్యమాలలో క్రియాశీలకంగా వ్యవరించే అభినవ్ కి ఇలా జరగడం భాదకరమని అభినవ్ ను ఓదార్చారు. పేట భాస్కర్ వెంట టిఎవైఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రాజయ్య, మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి లక్ష్మణ్,టిపిఎస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇత్వార్పేట లింగన్న తదితరులు పాల్గొన్నారు



## 10.000 రూపాయలు అందించిన శెట్టిపల్లి సర్పంచ్ గోదాదేవి ఎగిరి శెట్టి సత్యం

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి శెట్టిపల్లి గ్రామంలో ఎస్సై కానిస్టేబుల్ కి అయిన యువతి యువకులకు గ్రామ సర్పంచ్ 10,000 రూ!!లతో షూస్ డైనింగ్షన్ మన శెట్టిపల్లి గ్రామం అంటేనే ప్రతిభ కి మారు పేరు.కాగా ఇటీవల జరిగిన పోలీస్ శాఖ ఈవెంట్లో మన గ్రామ యువతి యువకులు ఎస్సై కానిస్టేబుల్ కి కావడం జరిగింది.వారి వివరాలు .సహదేవ్ ఎస్సై కానిస్టేబుల్ కి .మౌనిక మహేష్,నిఖిల్,హరిచంద్ర,రాజు,శ్రీను సెలెక్ట్ కావడం జరిగింది. వీరికి మన యంగ్ అండ్ డైనమిక్ లీడర్,శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం 10,000 రూ!!లు వెచ్చించి అందరికి షూస్ అందించడం జరిగింది.అలాగే గ్రామ యువకులందరికీ వాలీబాల్ తెచ్చుకోవడానికి 1500 రూ!!లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జవాజి జంగయ్య,శెట్టిపల్లి కుమార్,కట్ట మల్లయ్య,అర్థం జగదీశ్వర్,కట్ట పర్వతాలు,.వెంకటయ్య మరియు యువకులు పాల్గొనడం జరిగింది

## మగ్గం శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ల పంపిణీ



గడ్డి అన్నారం, వార్త మిర్రర్, డిసెంబర్ 4 : గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ దిల్ సుఖ్ నగర్ సేవా భారతి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు నెలల మగ్గం శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు యువతీ యువకులను స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.నిరుద్యోగ యువత ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



## డి. పోచంపల్లి గ్రామ బొడ్రాయి పునఃప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి ప్రతినిధి కొలను హనుమంత్‌రెడ్డి

దుండిగల్, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : డి పోచంపల్లి గ్రామంలో వైభవంగా జరుగుతున్న బొడ్రాయి పున:ప్రతిష్ఠ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి మరియు టిపిసిసి ప్రతినిధి కొలను హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రతినిధి కొలను హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బొడ్రాయి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతి కులం నా కులం ప్రతి మతం నా మతం ఆ కులంలో నేనుండాలి : సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 10 వ డివిజన్ కుర్మల్గుడా గ్రామ సమీపంలోని జె ఎన్ ఆర్ ఎం అపార్ట్మెంట్లలో నూతనంగా నిర్మించిన క్రైస్తవ మత ప్రార్థన మందిరాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి కులం నా కులం ప్రతి మతం నా మతం ఆ కులం లో నేను ఉండాలని నా ఆకాంక్ష కొంతమంది కావల్చుకొని రాజకీయ పబ్బం కోసం కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టే నీచ ప్రయత్నాలు చేస్తున్నారు రానున్న రోజుల్లో అందరికీ సమాధానం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ స్థానిక కార్పొరేటర్ రోహిణి రమేష్ ముదిరాజ్ మరియు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు క్రైస్తవ మత సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై,పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్‌కు సరూర్నగర్ స్టేడియం రెడీ

సరూర్ నగర్, వార్తా మిర్రర్, డిసెంబర్ 4 : హైదరాబాద్ మహానగరంలోని రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎస్సై కానిస్టేబుల్ పోలీస్ ఈవెంట్స్ కి సరూర్నగర్ స్టేడియం సర్వం సిద్ధమైంది.1600 మీటర్ల పరువు పందెం కోసం రన్నింగ్ ట్రాక్ ను అద్భుతంగా తీర్చిదిద్దారు. మరోవైపు షాట్ పుట్, లాంగ్ జంప్ కోసం సైతం ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నారు.ఈ క్రమంలో పలువురు అభ్యర్థులు ట్రాక్ చూసేందుకు తరలివస్తున్నారు. అత్యాధునిక మైక్రో టెక్నాలజీ తో కొలతలు జరగనున్నట్లు అధికారులు తెలిపారు.



## ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్‌తో అందెలా

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : నిర్మల్ పట్టణంలో కొనసాగుతున్న 5 వ విడత ప్రజా సంగ్రామ యాత్రలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ ప్రజా సంగ్రామ యాత్రలో బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు పాదయాత్ర జనసంద్రంగా మారింది పాదయాత్రలో బండి సంజయ్ తో కలిసి అడుగుల్లో అడుగేశి ముందుకు నడిచారు



## తెలంగాణ వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి: తాజ్పూర్ టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణలో కార్పొరేట్ దవాఖానాలకు దీటుగా ప్రభుత్వ ధవాఖానాల్లో సదుపాయాలు వైద్య సేవలు ఉన్నాయని అన్నారు కేసీఆర్ కిట్టు అమ్మ ఒడి వంటి పథకాలతో పాటు దవాఖానాలను బలోపేతం చేయడం వల్లే ఇది సాధ్యం అని ఇది కేసీఆర్ ఘనతని అన్నారు

# 1200 వందల మంది ఎస్సై కానిస్టేబుల్ విద్యార్థులకు అండగా నిలిచిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : హైదరాబాద్ లోని సరస్వతి నగర్ లో ఉప్పల చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో నందు ఆర్మీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై ఈవెంట్స్ 1200 మంది ఉచితంగా కోచింగ్ తీసుకుంటున్న వివిధ గ్రామాల నుంచి వివిధ జిల్లాల నుంచి వచ్చిన నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు శిక్షణ పొందుతున్న సమయంలో విద్యార్థి బలంగా దృఢంగా ఉండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా గత పది రోజుల నుండి పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఉచిత పుష్టికరమైన ఉదయం టిఫిన్ మాసాహారం శాకాహారం మరియు శుభ్రమైన ఆహార పద్ధతులను పాటిస్తూ ఈరోజు చివరి రోజు కాబట్టి విద్యార్థులకు తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అందించారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ చైర్మన్ ఠాగూర్ బాలసింగ్ వి3 ఛానల్ అధినేత కాచం సత్యనారాయణ గారు ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ వారితోపాటు మానస క్యాటరింగ్ నర్సంపల్లి సర్పంచ్ హనుమాన్ నాయక్, నందు ఆర్మీ అకాడమీ చైర్మెన్ నందు మరియు టీమ్ తదితరులు పాల్గొన్నారు



## తూప్రాన్ పేట గ్రామంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఈటెల రాజేందర్

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీశ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠ ధ్వజస్తంభం ప్రతిష్ట మరియు కళ్యాణోత్సవంలో కార్యక్రమానికి హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సుఖ సంతోషాలు ప్రసాదించాలని కోరుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,జడ్పీటీసీ చిలుకురి ప్రభాకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ చక్రం జంగయ్య,మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి,మండల బీజేపీ అధ్యక్షులు రిక్కల సుధాకర్ రెడ్డి,గ్రామాశాఖ అధ్యక్షులు గంధం ఆంజనేయులు,మంటిపెల్లి పెద్ద చెన్నయ్య,కాసం యాదయ్య యాదవ్,మంటిపెల్లి చిన్న మల్లయ్య యాదవ్,నర్సింహ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు





## బాల ఆంజనేయ స్వామి దేవాలయని దర్శించుకున్న ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి

మహబూబ్ నగర్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : మహబూబ్ నగర్ జిల్లాలో నీ చౌధర్ పల్లి గ్రామంలో బాల ఆంజనేయ స్వామి దర్శించుకున్న ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం రాఘవేందర్ పాల్గొనడం జరిగింది



## పాలకుర్ల మంజుల స్మారకార్థం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పాలకుర్ల మంజుల 10వ వర్ధంతి సందర్భంగా భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్,బీజేపీ పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేష్ గౌడ్ గర్భిణీ స్త్రీలకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భవాని యూత్ అధ్యక్షుడు వరగంటి మహేందర్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు ఉడుగు యాదయ్య గౌడ్,వరగంటి అమరెందర్ గౌడ్,వరగంటి రిశిక,రేనుకుంట్ల రమేష్,రాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ నియోజక వర్గాన్ని కెసిఆర్ దత్తతకు తీసుకొని అభివృద్ధి చేస్తానని చెప్పి నేటికీ నాలుగు సంవత్సరాలు

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగొని శ్రీనివాస్ గౌడ్

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావొస్తుంది. నల్గొండ నియోజకవర్గాన్ని కెసిఆర్ దత్తతకు తీసుకొని అభివృద్ధి చేస్తానని చెప్పి నేటికీ నాలుగు సంవత్సరాలు అవుతుంది . తెలంగాణ రాష్ట్రం అప్పులకుప్పగా చేసిండు అని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ నల్గొండ జిల్లా బిజెపి ఆఫీసులో పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. కెసిఆర్ నియంతృత్వ పాలన పై బిజెపి పార్టీ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నాయి బిజెపి కార్యకర్తలను కేసులపాలు చేస్తున్నారు ధరణి సమస్యలపై అనేక ఇబ్బందులకు గురి చేస్తుంది. వివిధ ప్రాంతాలలో వున్న వారి భూములను ,మరియు ప్రభుత్వ భూములను కెసిఆర్ లాకుంటున్నారు అనికోమటి రెడ్డి వెంకట్ రెడ్డీ నాలుగు సార్లు గెలిచిన అభివృద్ధి జరగలేదు మరి భూపాల్ రెడ్డి నీ గెలిపిస్తే నల్గొండ దత్తత తీసుకుంటా అని చెప్పి నాలుగు సంవస్రాలు అవుతున్న నల్గొండ ఏమ్ అభివృద్ధి జరగలేదు.. నల్గొండ నియోజక వర్గంలో ప్రజా గోస బిజెపి బరోసా బైక్ యాత్ర ప్రారంభం చేస్తున్నాము అని శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు కొంత మంది మంత్రుల గ్రామంలో మినహా ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయలేదు. నల్గొండ జిల్లా లో బి ఈ డి చేసిన నిరుద్యోగులు వేలలో వున్నారు కానీ ఏ ఒక్కరికీ కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు హుందాగా ఉండాల్సిన గుత్త సుఖేందర్ రెడ్డీ చిల్లర రాజకీయాలు చేస్తున్నాడు అని అన్నాడు నల్గొండ నియోజక వర్గానికి ఎన్ని నిధులు ఇచ్చిందో శ్వేత ప్రభుత్వం ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము.. నల్గొండ లో ఆర్ అండ్ బి ద్వారా చేపట్టాల్సిన రోడ్ లని నల్గొండ మున్సిపాలిటీ ప్రజల సొమ్ముతో ఏ విధంగా



అభివృద్ధి చేస్తున్నారో చెప్పాలి అని నియోజక వర్గం మొత్తం అభివృద్ధిలో కుంటుపడింది రాబోయే రోజుల్లో నిన్ను నల్గొండ నియోజక వర్గ ప్రజలు మిమ్మల్ని పాతరేస్తారు అని మాధగోని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు నల్గొండ నియోజక వర్గంలో వెయ్యి కోట్లు కేటాయిస్తే ఆ పనులు జరుగుతాయి అని చెబుతున్నాము నల్గొండ నియోజక వర్గంలో డిసెంబర్ 9 నుండి బైక్ ర్యాలీ కొనసాగిస్తున్న మూ అని ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మరియు బైక్ యాత్ర ప్రముఖ్ వీరెల్లి చంద్రశేఖర్,నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు నూకల వెంకట్ నారాయణ రెడ్డీ,దాయం భూపాల్ రెడ్డి, పాలకూరి రవి గౌడ్ ,మోరిశెట్టి నాగేశ్వర్ రావు,చర్లపల్లి గణేష్, అవుల మధు,గడ్డం మహేష్,దుబ్బాక సాయి తదితరులు పాల్గొన్నారు



## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రజా సేవకుడు పాపిశెట్టి రాము

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వీరబోమ్మ రామ్మోహన్ ఆద్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సేవకుడు పాపిశెట్టి రాము కొణిజేటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మండెం చంద్రశేఖర్, కండె పాండురంగయ్య, డా బిక్కుమండ్ల శ్రీనివాస్, బిక్కుమండ్ల నర్సింహ, సురేష్, ఆకుతోట శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీధర్,సామల వెంకటేష్, రాచమల్ల శేకర్ తదితరులు పాల్గొన్నారు



## ముస్లిం కమిటీ అధ్యక్షునికి సన్మానం

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 04 : ఇటీవల జరిగిన మర్కాజి ఇంతేజామి ముస్లిం కమ్యూనిటీ ఎన్నికలలో అధ్యక్షుడిగా గెలుపొందిన మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కు మాజీ జెడ్పి చైర్ పర్సన్ తులా ఉమా ఆదివారం పట్టణంలోని వారి నివాసం లో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వెల్దండ గిరిజన సంఘం నూతన అధ్యక్షులుగా రాత్లావత్ పంతులు నాయక్.ఉపాధ్యక్షులుగా లోక్య నాయక్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని గిరిజన భవనంలో ఆదివారం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ అధ్యక్షతన గిరిజన కులస్తుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో వెల్దండ మండల గిరిజన సంఘం అధ్యక్షులుగా పోషామ్మ గడ్డ గ్రామానికి చెందిన రాత్లావత్ పంతులు నాయక్,గాను గట్టు గ్రామానికి చెందిన లోక్యా నాయక్ లను ఉపాధ్యక్షులు గాఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు పంతులు నాయక్,ఉపాధ్యక్షులు లోక్యా నాయక్ ఈ అవకాశం కల్పించిన గిరిజన కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి క్షణం గిరిజన జాతి కోసం కృషి చేస్తామని అన్నారు.గిరిజన జాతిలో పుట్టడం మా అదృష్టం అన్నారు.మాట్లాడుతూ కార్యనిర్వాహక అధ్యక్షులుగా నర్సింగ్ నాయక్ జనరల్ సెక్రెటరీగా శ్రీను నాయక్ కార్యదర్శి గా గణ్యా నాయక్ కోశాధికారిగా కీమ్యా నాయక్ సలహాదారులుగా వెంకట నాయక్ లాలు నాయక్ నారాయణ నాయకు లను ఎన్నుకున్నారు.నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులు లను కమిటీ సభ్యులను గిరిజనులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్ రాహుల్ నాయక్



మహేష్ నాయక్ దేశ్యా నాయక్ శ్రీను నాయక్ సూరి నాయకు,,నగరగడ్డ సర్పంచ్ దశరథ్ తిరుపతి, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు



## మంత్రి హరీష్ రావు ని కలిసిన కొనాయిపల్లి సర్పంచ్ మిట్టపల్లి వసంత రుషి

సిద్దిపేట వార్త మిర్రర్ : ఆర్థిక ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు నివాసంలో కుకునూరుపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసి తొందర్లోనే రెవెన్యూ కార్యాలయం ఏర్పాటు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొనాయిపల్లి గ్రామ కో ఆప్షన్ మెంబర్ ఉపేందర్ గౌడ్ కుకునూర్ పల్లి కోఆప్షన్ మెంబర్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం రాంకీ చౌరస్తా శ్రీరామ్ నగర్ కాలనీ చౌరస్తా, ద్వారకా నగర్ భారత్ పెట్రోల్ బంక్ మహదేవ్ పురం మూడు ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ( గురుస్వామి ) అనంతరం మాట్లాడుతూ డివిజన్లోని ప్రతి ఒక్క వాడలో సుందరకంగా వెలుగులతో నింపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్ పరస శ్రీనివాస్ యాదవ్ నవాబ్ దాసారం లక్ష్మణ్ యాదిరెడ్డి మురళీకృష్ణ కాలనీ కమిటీ మెంబర్స్ శేఖర్, వెంకట్, రాజేష్ గౌడ్, శ్రీనివాస్ దివాకర్, ఏకాంబరం, ధనరాజ్, సురేంద్రబాబు రావుల శేషగిరి యువసేన సభ్యులు నవీన్ మహేందర్ మరియు డివిజన్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## నల్గొండ బిజెపి జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రశిక్షన శిబిరం కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చలమల్ల సీతారాం రెడ్డీ అధ్యక్షతన జరిగిన సమావేశం

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ : ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డీ ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్షిమ్మ రెడ్డీబిజెపి రాష్ట్ర నాయకుల వీరెల్లి చంద్రశేఖర్,బిజెపి నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ ,బిజెపి కిసాన్ మోర్చరాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాలకూరి యలెంద్ర గౌడ్ ,కట్ట వెంకట్ రెడ్డి,భవనం మధుసూధన్ రెడ్డీ,దాసోజు యాదగిరా చారి,బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్,భిపంఘి జగ్జీవన్,గుండా నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..




## ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం రాంకీ చౌరస్తా శ్రీరామ్ నగర్ కాలనీ చౌరస్తా, ద్వారకా నగర్ భారత్ పెట్రోల్ బంక్ మహదేవ్ పురం మూడు ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ( గురుస్వామి ) అనంతరం మాట్లాడుతూ డివిజన్లోని ప్రతి ఒక్క వాడలో సుందరకంగా వెలుగులతో నింపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్ పరస శ్రీనివాస్ యాదవ్ నవాబ్ దాసారం లక్ష్మణ్ యాదిరెడ్డి మురళీకృష్ణ కాలనీ కమిటీ మెంబర్స్ శేఖర్, వెంకట్, రాజేష్ గౌడ్, శ్రీనివాస్ దివాకర్, ఏకాంబరం, ధనరాజ్, సురేంద్రబాబు రావుల శేషగిరి యువసేన సభ్యులు నవీన్ మహేందర్ మరియు డివిజన్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్‌కి ఘన సన్మానం

చారకొండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : కల్వకుర్తి నియోజక వర్గం చారకొండ మండలం గోకారం గ్రామంలో ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పరశురాములు, వార్డు మెంబర్లు గజ్జె శ్రీనివాసులు, సరిత మల్లయ్య, పార్వతమ్మ కృష్ణయ్య, పగడాల వెంకటయ్య, రామచంద్రి, బాలగోని వెంకటయ్య,తిరుపతయ్య,వెంకటయ్య, దామర్ల శ్రీను, విష్ణు, గుండె అల్లాజి, గ్రామ పెద్దలు కలిసి జడ్పీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన బాలాజీ సింగ్ ఠాగూర్ కి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు



## జడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్ సన్మానించిన తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల్ జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆహ్వాన మేరకు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ లతో కలసి ఈరోజు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, నందు అకాడమీలో శిక్షణ తీసుకుంటున్న పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులను అభినందించారు శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులతో మాట్లాడుతూ కృషి పట్టుదల లక్ష్యంతో ముందుకు సాగి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.తదుపరి ట్రస్ట్ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్ తో పాటు, నందు అకాడమిక్ సభ్యులు జడ్పీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

# అభాగ్యులకు అండగా... ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి

## పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ డిసెంబర్ 04 వార్త మిర్రర్ : అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన 66మంది సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ. 26. 10లక్షల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు.ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్దిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్దిక ఇబ్బందులు పడుతున్న ఎనో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినిమ్గెగపర్చుకొవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,వైస్ చైర్మన్ రహత్ అలీ,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న



వెంకటేశ్వర్లు,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్, వెలుగురి వల్లపు రెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,పొన్నబోయిన సైదులు,సర్పంచులు శీలం శేఖర్ రెడ్డి,వింజమురి రవి,టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,ఎర్ర యాదగిరి, బోయ సుధాకర్ రెడ్డి,పల్లెపు అశోక్,వంకూనవత్ నాగు నాయక్,రవి,వెంకటయ్య,పాల్గొన్నారు.



## రెస్టారెంట్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : హైదరాబాద్ కర్మన్ ఘాట్ ఆవరణలో నాగిళ్ల యాదవ సోదరులు శివరాజ్ యాదవ్ వరుణ్ యాదవ్ ల హోటల్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆమనగల్ యాదవ సంఘం అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ పాల్గొన్నారు

## యువకులకు ఉపాధి కల్పనకు అవగాహన శిబిరం ఏర్పాటు 5-12-2022

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4 : కల్వకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువతీ,యువకులకు తెలియజేయడం ఏమనగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలోచన మేరకు యువత అభిప్రాయ సేకరణ,ఉపాధి కల్పనకు అవగాహన శిబిరాన్ని ఆమనగల్లు నిర్వహిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తు న్నాము. కావున కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల యువతీ, యువకులు తమ ఉజ్వల భవిష్యత్తుపై ఈ శిబిరానికి తప్పక హాజరై ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవి. తేదీ 5-12-2022 సోమవారం ఉదయం:10 గంటలకు, స్థలం: ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం సూర్యలక్ష్మి కాటన్ మిల్ ఎదురుగా ఆమనగల్

**- మీ ఐక్యత ఫౌండేషన్**



## అమెరికాలో గ్రాన్యూల్స్ ప్యాకేజింగ్ యూనిట్

రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ గ్రాన్యూల్స్..అమెరికాలో ప్యాకేజింగ్ యూనిట్‌ను నెలకొల్పింది. 79 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ కోసం 125 మిలియన్ డాలర్లు(రూ.101 కోట్లకు పైమాటే) పెట్టుబడిగా పెట్టినట్లు తెలిపింది. కన్స్యూమర్ హెల్త్ డివిజన్ పరిధిని మరింత విస్తరించడంలో భాగంగా ఈ యూనిట్‌ను నెలకొల్పినట్లు, ముఖ్యంగా అక్కడి ఫార్మాస్యూటికల్స్ ప్యాకేజింగ్ కార్యకలాపాల్లోకి ప్రవేశించినట్లు అయిందని కంపెనీ ఫౌండర్, ఎండీ కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ నూతన ప్యాకేజింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడంతో ఏపీఐ నుంచి ప్యాకేజింగ్‌కు వర్టికల్‌గా అనుసంధానించబడిన కొన్ని ఔషధ కంపెనీల్లో గ్రాన్యూల్స్ కూడా ఒకటిగా నిలువనుందని, ఇది గొలుసుకట్టు పటిష్ఠతను మరింత పెంచుతుందన్నారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో పారిశ్రామికరంగంలో నూతనోత్తేజంతో దూసుకుపోతున్నదని, ముఖ్యంగా ఔషధ రంగం అంచనాలకుమించి వృద్ధిని నమోదు చేసుకుంటున్నది.




## విదేశీ మారక నిల్వల్లో వృద్ధి.. 550.14 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ నిల్వలు

దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో వృద్ధిరేటు కొనసాగుతున్నది. నవంబర్ 25తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 2.89 బిలియన్ డాలర్ల వృద్ధితో 550.14 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతకుముందు వారం అంటే నవంబర్ 18తో ముగిసిన వారంలో దేశంలో విదేశీ మారక నిల్వలు 547.25 బిలియన్ డాలర్లు ఉన్నాయి.కాగా, విదేశీ మారక నిల్వల్లో గత మూడు వారాల నుంచి వరుసగా వృద్ధి రేటు కనిపిస్తున్నది. అయితే విదేశీ మారక నిల్వల్లో మూడు వారాల నుంచి వరుసగా వృద్ధి నమోదవుతున్నా.. బంగారం నిల్వలు మాత్రం భారీగా తగ్గిపోతున్నాయి. నవంబర్ 25తో ముగిసిన గత వారంలో బంగారం నిల్వలు 73 మిలియన్ డాలర్లు తగ్గి 39.93 బిలియన్ డాలర్లకు పడిపోయాయి.కాగా, గత అక్టోబర్‌లో విదేశీ మారక నిల్వలు వేగంగా తగ్గిపోయాయి. 524 బిలియన్ డాలర్లకు తగ్గి రెండేళ్ల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.

# శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం పరకాల లో శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర ముగింపు మహోత్సవము

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణం ప్రసిద్ధశైవక్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమాలు పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం నవంబరు 28 నుండి డిసెంబర్ 4 ఆదివారం వరకు శైవాగమ పండితులు శ్రీ బ్రహ్మ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆలయ కమిటీ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో షష్టి జాతర కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల ముగింపు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మన ఊరు మన గుడి మన జాతర అను కార్యక్రమాలలో భాగంగా సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవములను దిగ్విజయం చేయుటకు మాకు వెన్నంటే ఉండి అనునిత్యము వారి సహాయ సహకారాలు అందించిన పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ భారతదేశంలోనే షష్టి జాతర నాలుగు ప్రదేశాల్లో మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, తిరుత్తని, కుక్కి,,పళని, పరకాల అను నాలుగు ప్రదేశాలలో అంగరంగ వైభవంగా షష్టి మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలియపరిచారు.అలాంటిది మన పరకాలలో షష్టి జాతర జరుపుకోవడం మన పరకాల ప్రజల అదృష్టమని ఇంతటి విశిష్ట కలిగిన షష్టి జాతర వారం రోజులు పరకాల పట్టణం లో మరో కుంభమేళాను తలపించే విధంగా పరకాల ,పరకాల పరిసర గ్రామ ప్రజలు అశేషజన వాహినితో విశిష్టమైన పూజా కార్యక్రమాలతో భక్తులుభక్తిశ్రద్ధలతో షష్టి జాతర కళ్యాణ మహోత్సవంలో ఆలయ ప్రాంగణంలో విశేష పూజలలో, ఆనతి కట్టుట, అష్టదిగ్బంధన, వంశ పారంపర్య అర్చకుల స్వగృహము నుండి షష్టి బోనమును ఆలయమునకు చేర్చుట,బండ్లు తిరుగుటకార్యక్రమాలను కన్నుల పండగ నిర్వహిస్తూన్న ఆలయ అర్చకులకు, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోనము ఊరేగింపు కార్యక్రమంకు సహకరించిన శాంతిభద్రతలను పరిరక్షించిన పరకాల పోలీస్ వారికి గుడి ప్రాంగణంలో పరిశుభ్రతకు సంబంధించిన పారిశుధ్య పనులల్లో పాలుపంచుకున్న పురపాలక సంఘం సిబ్బందికి, కమిషనర్ గారికి ,చైర్మన్,వైస్ ఛైర్మెన్ కి, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకోవడం జరిగింది. షష్టి జాతర మహోత్సవ ముగింపు కార్యక్రమాలలో భాగంగా షష్టి జాతరలో వారాంతర పూజలలో విఘ్నేశ్వర పూజ



అంకురార్పణలు చందనోత్సవము సరస్వతీ పూజ స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నిత్యానిహికమో చందనోత్సవము సరస్వతీ పూజ నాగవల్లి తాంబూలోత్సవము అన్న పూజోత్సవము చివరి రోజున మహా పూర్ణాహుతి, త్రిశూల స్నానము, ద్వజవరోహణ, మహదాశీర్వచనము తీర్థ ప్రసాద వితరణతో జాతర ముగింపు నేపథ్యంలో షష్టిజాతర ఇంత పెద్ద మొత్తంలో దిగ్విజయం కావడానికి సహాయ సహకారాలు అందించిన సహకరించిన ప్రతి ఒక్కరికి మరియు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా అనునిత్యం ఆలయంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించిన దాతల అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. మన ఊరు మన గుడి మన షష్టి జాతర కార్యక్రమానికి విచ్చేసిన భక్త మహాశయులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియపరచడం జరిగింది.చాల ముక్యంగా మన ఆలయ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసిన ప్రింట్ ,మీడియా విలేకరులకు ప్రత్యక కృతజ్ఞతలు.షష్టి జాతర దిగ్విజయానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ధర్మకర్తల మండలి ఆలయ ఈవో వెంకటయ్య, ఆలయ అర్చకులు, భక్తులు, పాల్గొన్నారు.

# రిలయన్స్ చేతికి మెట్రో.. డీల్ విలువ రూ.4,000 కోట్లు

రిటైల్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి దేశీయ కుబేరుల్లో ఒకరైన ముకేశ్ అంబానీ మరో దిగ్గజ సంస్థను కొనుగోలు చేయడానికి సిద్ధమయ్యారు. డీ-మార్ట్, హైపర్‌మార్కెట్స్ నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి ఏకంగా మెట్రో క్యాష్ అండ్ క్యారీని హస్తగతం చేసుకోవడానికి పావులు కదుపుతున్నారు. బిగ్‌బజార్ కొనుగోలు విషయంలో అమెజాన్ అడ్డుపుల్ల వేయడంతో దీని నుంచి వైదొలిగిన రిలయన్స్ రిటైల్ ఇక మెట్రోపై దృష్టి సారించినట్టు తెలుస్తున్నది. మెట్రోను 500 మిలియన్ యూరోల(రూ.4 వేల కోట్లకు పైమాటే)కు కొనుగోలు చేయబోతున్నారు. దేశవ్యాప్తంగా సంస్థకు 31 హోల్‌సేల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతోపాటు భూములు, ఇతర ఆస్తులు ఉన్నాయి.రిటైల్ రంగంలో అగ్రగామిగా వెలుగొందుతున్న రిలయన్స్ రిటైల్..బిజినెస్2బిజినెస్(బీ2బీ) సెగ్మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. దీంట్లోభాగంగా జర్మనీకి చెందిన మెట్రో ఏజీఎస్ క్యాష్‌అండ్ క్యారీ బిజినెస్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నది. ఇందుకు సంబంధించి ఇరు సంస్థల మధ్య జరుగుతున్న చర్చలు ఈ నెల చివరి నాటికి కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తున్నది. దేశీయ బీ2బీ రంగంలో ఇదే అతిపెద్ద ఒప్పందం కానున్నదని, ఇందుకు నియంత్రణ మండళు అనుమతించాల్సి ఉంటుందని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన అత్యంత సన్నిహితులు మీడియాకు వెల్లడించారు. కొనుగోలుదారులకు నూతన షాపింగ్ అనుభవం అందించాలనే ఉద్దేశంతో మెట్రోను కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు, ముఖ్యంగా తక్కువ ధరకే వస్తువులను అందించాలనుకుంటున్నట్టు ఆయన చెప్పారు.హైదరాబాద్‌లో సంస్థ నాలుగు స్టోర్లను నెలకొల్పింది. వ్యాపార విస్తరణలో భాగంగా దేశీయంగా తొలిసారిగా ఢిల్లీలో ప్రారంభించిన




సంస్థ..దక్షిణాదిలో పాగా వేయడానికి ముందుగా బెంగళూరును ఎంచుకున్నది. ఆ తర్వాత హైదరాబాద్‌లో నలువైపులా నాలుగు స్టోర్లను నెలకొల్పింది. వీటితోపాటు గుజరాత్, పంజాబ్‌లలో ఒక్కో స్టోర్‌ను నెలకొల్పింది. ప్రస్తుతం సంస్థకు దేశవ్యాప్తంగా 31 అవుట్‌లెట్లను కలిగివున్నది. మెట్రోను రిలయన్స్ కొనుగోలు చేస్తుండటంతో సంస్థలో పనిచేస్తున్న 4 వేల మంది సిబ్బంది ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# జొమాటో బాటలో ఒయో 600మంది ఉద్యోగులను తొలగించనున్న సంస్థ

టెక్, సోషల్‌మీడియా సంస్థలతో పాటు ఫుడ్ డెలివరీ యాప్ జొమాటోలో కూడా ఈమధ్య భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా హోటల్ సర్వీస్ అందించే ఒయో కంపెనీ కూడా ఉద్యోగులను ఇంటికి పంపించనుంది. దాదాపు 600 మందిని తొలగిస్తున్నట్టు ఒయో శనివారం వెల్లడించింది. అంటే.. ప్రస్తుతం ఉన్న 3,700 మందిలో 10 శాతం మంది ఇంటిదారి పట్టనున్నారు. అంతేకాదు సేల్స్ విభాగంలో 250 మంది కొత్తవాళ్లను తీసుకుంటామని కంపెనీ తెలిపింది. వీళ్లకు వ్యాపార వృద్ధి, అనుబంధాల నిర్వహణ బాధ్యతలు అప్పగించనుంది. కంపెనీని లాభాల బాట పట్టించేందుకు, నిర్వహణ వ్యయం తగ్గించుకునేందుకు ఒయో ఈమధ్య భారీ మార్పులు చేపట్టింది. ఆ క్రమంలోనే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రొడక్ట్, ఇంజనీర్ల మీద ప్రభావం పడనుంది.ఒయో స్టార్టప్‌ను రితేశ్ అగర్వాల్ 2012లో ప్రారంభించాడు. ఒయో రూమ్స్‌ను హోటల్స్, హోమ్ అని కూడా పిలుస్తారు. హోటళ్లను లీజుకు లేదా ఫ్రాంఛైజ్‌కు ఇస్తుంది. ఒయో అధికారులు మొదట్లో బడ్జెట్ హోటళ్లకే ప్రాధాన్యం ఇచ్చేవాళ్లు. 2020 నాటికి 80 దేశాల్లోని 800 పట్టణాలకు ఒయో కంపెనీ విస్తరించింది. ప్రస్తుతం ఒయో చేతిలో 10 లక్షలకు పైగా రూమ్స్ ఉన్నాయి.




# డచ్ దరువు అమెరికాపై 3-1తో అద్భుత విజయం

ఫిఫా ప్రపంచకప్‌లో అసలు సిసలు మజా మొదలైంది. ఇక నుంచి గెలిస్తే ముందుకు, ఓడితే ఇంటికే. మెగాటోర్నీ తొలి ప్రిక్వార్టర్స్ పోరులో నెదర్లాండ్స్ దుమ్మురేపింది. సంప్రదాయ ఆటతీరుతో కట్టిపడేస్తూ అమెరికాను మట్టికరిపించింది. ఆది నుంచే తమదైన దూకుడు కనబరిచిన డచ్ టీమ్..అమెరికాను ఓ ఆటాడుకుంది. చురుకైన స్ట్రైకింగ్‌కు తోడు పటిష్ఠమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. అభిమానుల అశేష మద్దతుతో చెలరేగిన నెదర్లాండ్స్ తమ వరుస విజయాల పరంపరను కొనసాగిస్తూ క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది.అల్ రయాన్: ఫిఫా ప్రపంచకప్‌లో నాకౌట్ ధమాకా షురూ అయ్యింది. లీగ్ దశలోనే ఫ్యాన్స్‌ను ఉర్రుతాలూగించిన మెగాటోర్నీ మరిన్ని తళుకుబెళుకులతో సిద్ధమైంది. శనివారం జరిగిన తొలి ప్రిక్వార్టర్స్ పోరులో నెదర్లాండ్స్ 3-1 తేడాతో అమెరికాపై అద్భుత విజయం సాధించింది. డచ్ జట్టు తరఫున మెంఫిస్ డెపె(10ని), డాలీ బ్లైండ్(45ని), డెంజెల్ డమ్‌ఫ్రైస్(81ని) గోల్స్ అందించారు. హాజీ రైట్(76ని) అమెరికాకు ఏకైక గోల్ అందించాడు.అమెరికాతో కీలకమైన ప్రిక్వార్టర్స్ పోరులో నెదర్లాండ్స్ ఆది నుంచే తమదైన జోరు కనబరిచింది. మ్యాచ్ పదో నిమిషంలో సహచరుల నుంచి 21పాస్‌ల ద్వారా బంతిని అందుకున్న మెంఫిస్ కండ్లు చెదిరే రీతిలో గోల్ కొట్టాడు. దీంతో డచ్ టీమ్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్ ప్రథమార్ధం మరికొద్దిసేపట్లో ముగుస్తుందనగా డాలీ బ్లైండ్..అమెరికా రక్షణ శ్రేణిని కంగుతినిపిస్తూ గోల్ కొట్టాడు. అమెరికా డిఫెండర్లు నిశ్చేష్టులైన వేళ బ్లైండ్ కొట్టిన గోల్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది. కీలకమైన ద్వితీయార్ధంలో ప్రణాళిక ప్రకారం ముందుకుసాగిన



లాయిస్ వాన్‌గాల్ కోచ్‌గా వ్యవహరిస్తున్న నెదర్లాండ్స్‌కు అమెరికా పోటీనిచ్చే ప్రయత్నం చేసింది. మ్యాచ్ 76వ నిమిషంలో డచ్ డిఫెన్స్‌ను చేధిస్తూ రైట్ గోల్ చేయడంతో స్కోరు 1-2కు చేరింది. కానీ అమెరికా ఆశలు ఎక్కువసేపు నిలువలేదు. ఐదు నిమిషాల వ్యవధిలో డమ్‌ఫ్రైస్ చాకచక్యంగా గోల్ చేయడంతో నెదర్లాండ్స్ గెలుపు సంబురాల్లో మునిగిపోయింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038